# జోకోపాసనా ప్రేమోపాసన

ఇహలోకంలో ఒక వ్యూళ్ళో ఓ కాలేజీ హాస్టలు పన్నెండో నెంబరు రూములోంచి నిస్పృహతో కూడిన మూడు బారల మూల్గు వచ్చింది.

"ప్స్" అంటూ కుర్చీలో నిటారుగా కూర్చోలేక శేషగిరి వెనక్కి వాలిపోయాడు.

"అల రాముడు ఏకపత్నీ వ్రతుడెందుకు అయ్యాడో నీకు తెలుసుటోయ్ ఆచారీ" అన్నాడు పాపారావు చదువుకున్న నవలను వొళ్ళో పడేసుకుంటూ.

"నాకు తెలియదు. నా పేరు ఆచారి కాదు. నువ్వు చెప్పనక్కర్లేదు— నా బాధ నీకు — నీకే కాదు ఈ ఇహలోకంలో ఎవరికీ తెలీదు — ప్స్!" అన్నాడు శేషగిరి కుర్చీలో ఇంకొంచెం దిగజారి, మరి కొంచెం వెనక్కి వాలుతూ.

వికసితత, స్మితవదనుడై పాపారావు నోరు తెరిచి మాట్లాడేంతలో వరండాలో "సిగరెట్లోచ్చే" అన్న కేక వినబడింది. వెనువెంట ఆ కేక వోనరు అదే రూములోకి వచ్చేశాడు తుఫానులా. "నాకొచ్చే" అన్నాడు పాపారావు రివ్వున లేచి నిలబడుతూ.

"నీ ముఖం. అర్భకుడా. నేనడిగింది సిగరెట్లు నా కెవరిస్తారోచ్ అని — కూర్చో! కూర్చో" అంటూ నరసింహం పాపారావుని యధాస్థానం లోకినెట్టి, తను పెట్టెమీద కూర్చున్నాడు. కూర్చుంటూ "అవును, నేనూళ్ళో లేకుండా చూసి శేషగిరికి సలపరం తగిలించావ్నే" అన్నాడు.

శేషగిరి నిట్టూర్పు వదిలాడు.

"రెండుంపావు మూరలు" అన్నాడు నరసింహం వెంటనే.


"ఛి ఛాదస్తుడా. వెళాకోళానికి వేళాపాళా లేదు. వాడో మూల ఛస్తూంటే" అంటూ పాపారావు మందలించాడు.

మూల ఛావడమెందుకింత గది వుండగా అనబోయి, ఆపుకుని "కటకటా క్షంతవ్యుస్లో అసలేం జరిగింది" అన్నాడు నరసింహం.

"సలపరం లేదు, తీపరమూ లేదు. వెర్రి వెధవాయ్. లవ్ — లవ్ స్టోరీ — ప్రథమాంకంలో వున్నాడంతే" అన్నాడు పాపారావు తన జేబు లోంచి సిగరెట్టు బయటికి తీస్తూ.

"హలాగా! క్షివ్వా, ఎవర్నీ" అంటూ నరసింహం ఛటుక్కునా సిగరెట్టు లాక్కుని "ఆ... ఇవ్వన్నావ్ కదూ... ఎవర్నీ" అన్నాడు అగ్గిపెట్టి కోసం వెతుక్కుంటూ.

"జడ్డి వెధవ" అన్నాడు పాపారావు



విసుగ్గా.

"ఓయ్! జడ్జి వెధవనా వీడు ప్రేమించింది — ఎవరా జడ్జి వెధవ, ఏమా కథ" అంటూ నరసింహం గూట్లో అగ్గిపెట్టె దాని పక్కనున్న చిల్లర డబ్బులు స్వాధీన పరుచుకున్నాడు.

"ఛ" అని "లక్ష్మి దేవినా" అన్నాడు శేషగిరి.

నరసింహం ఎగిరి, అదిరిపడి, స్థిమితపడి "ఏప్టీ! సాక్షాత్తూ ఆ లక్ష్మీదేవినే" అన్నాడు క్రిందపడ్డ సిగరెట్టు పీకల్లో వో మాదిరి పెద్దదాన్ని ఎంచుకుంటూ.

"హావును" అన్నాడు శేషగిరి.

"అఘోరించావులే — ఆ పిల్ల పేరి మూణ్ణెల్ల పొద్దయితే యిప్పుడేం జబ్బు నీకు" అని, "అయితే నీ పేరు ఆలస్యంగా ప్రేమించిన అమాయక ప్రేమికుల జాబితాలో అట్టడుగున వస్తుంది" అన్నాడు సిగరెట్టు పొగవదుల్తూ.

"నాకు చకాచికీ ప్రేమించడాలు కుదర్వు. ఎంచి, యోచించి, ఆలోచించి, విచారించి..."

"చింబావులే కాని విచారించక" అన్నాడు పాపారావు అడ్డొస్తూ.

"విను... మొన్న శనివారం — ఆమె తలంటుకుని, లేత గులాబీ రంగు చీరా, అదే రంగు జాకట్టూ... ప్చ్ ప్చ్... ఆనాడు సరిగా చూశానంతే..."

"పడ్డావు ప్రేమలో..."

"అవును గాని నర్రీ! ఇంకా ఎవరైనా నా లక్ష్మీదేవిని ప్రేమించారా! చెప్పరా!! ఇందాక గూట్లోంచి తీసుకున్న చిల్లర డబ్బులు అప్పంగా తీస్కోలే... ఏం" అన్నాడు శేషగిరి కుర్చీలోంచి లేచి నరసింహం దగ్గర కెళుతూ.

"బావుంది. గూడు నీది గానీ డబ్బులు నీవని అజ ఏముంది! ఆ డబ్బులు నావీ అవ్వచ్చు కదా, నావి నాకివ్వడం కూడా గొప్పేనా! పోన్లే... విషయానికొచ్చేద్దామాగు" అంటూ తూర్పున పోయి, పోయినంత వేగంతో వో పుస్తకంతో తిరగొచ్చాడు నరసింహం.

"విన్ను తగలేసిరి" అన్నాడు పాపారావు. నరసింహం సిగ్గుతో, గర్వంతో, సింహం అయి

## భూపతి

పోయి, అంతలో నిభాయించుకుని, పుస్తకం తిరగేస్తూ, సుబ్బారావు, వీడందరికంటే ముందే ప్రేమించినా వాళ్ళ మేనమామ కేకలేయడం వల్ల విత్‌డ్రా అయిపోయాడు ప్రసాదరావు. వీడు తెగించి ప్రేమించినా, ఆ పిల్ల అన్నయ్యా అని పిలిచినందువల్ల అలానే సెటిలైపోయాడు" అంటూ మరి కొందరి వృత్తాంతాలు చదివి, "ప్రస్తుతం నీకు విలువ లేదు... ఆ! అన్నట్టు తొలి చూపెప్పుడు, మలి చూపు మళ్ళెప్పుడు" అన్నాడు బుక్కు తిరగేస్తూ.


"తొలి చూపు తెలీదు. మలి చూపు మాత్రం మొన్న పొద్దున్న" అన్నాడు శేషగిరికి బదులు పాపారావు.

"ఆరోజు..." అంటూ పేజీ తిప్పి "తల్లో ఎర్ర మందారం, చేతిలో మూడు పుస్తకాలు, చెవులకు బాకులు... ఐమీన్ అటువంటి దుద్దులు" అన్నాడు ఆ పేజీ చదువుతూ.

"అవున్రా" అన్నాడు శేషగిరి.

"హావునవును. భోజనానికి టైమయ్యింది. అవతల కాలేజికి టయిమవుతోంది.... పదండి ముందుకు తోసుకు" అన్నాడు నరసింహం లేచి నిలబడి.

కాలేజీలో గంట గణగణలాడి, విద్యార్థి



లోకంలో "టైము సరి కాని గడియారాలున్నవాళ్ళు టైము దిద్దుకోండోచ్" అంది. విద్యార్థిలోకం అయిష్టంగా శిరసావహించింది. జనం కోలాహలంగా, వరద బాధితుల గుంపుల్లా, సంపూర్ణ యాత్రా స్పెషల్ రైలు దిగిన భక్త బృందాల్లా, మొయ్యలేని శరీరాలతో, అంతకు తీసిపోని పుస్తకాల బరువులతో తిని ఉత్సాహంతో తీరుగాడ నారంభించారు.

వెనుక చూపు ఎక్కువయిన కుర్రోళ్ళు చూపు బొత్తిగా ముందు లేక, ముందుకు నడుస్తూ వెనక్కు చూస్తున్న మరో జత కాళ్ళను తొక్కేస్తూ సారీలు చెప్పుకుంటూ, వొప్పుకుంటూ పోతున్నారు.

ఇవన్నీ చూస్తున్న లేడీ కళ్లు తమ జాతి వాళ్ళతో ఇవే సంగతులు ఆ భాషల్లో చెప్పుకుంటూ రుమాళ్ళో, పైట చెంగులో, పెన్నులో, పెన్సిళ్ళో, జామెట్రీ బాక్సులో, అవి ఏవీ లేనివారు చేతులతో మూతి మూసుకుంటూ, అవీ దగ్గరగా లేని వాళ్ళు తమ ఇకిలింపును దాచలేక, బాహాటంగానే ప్రదర్శిస్తున్నారు. ఇవన్నీ చూస్తూ నడుస్తున్న ఉపాధ్యాయులు రాయో, రప్పో తన్ని, తూలి పడబోయి, నిభాయించుకుని "అదేపాయె" అనుకుని పోతున్నారు.

ఇవన్నీ మనకేల అన్నట్టుగా సైకిలు షెడ్డులో వో విద్యార్థి వో చిన్న బల్లవంటి దానిమీద కూర్చుని వచ్చేపోయే వారి జాక్షులను చూసుకుంటూ ఫడామడా రాసుకుపోతున్నాడు. అది చూస్తూ పక్కన్నించున్న మరో వ్యక్తి "ఏం ఉపయోగంరా దీనివల్ల వోస్త్రీ" అన్నాడు వర్రీ అవుతూ నరసింహం వచ్చేశాడు. ఇంతలోగా శేషగిరి ఆవురావురుమంటూ వచ్చి "ఇవాళే..." అన్నాడు. నరసింహం చేయి జాపాడు. ఫీజు చేతిలో పడింది.

"నల్ల శాటీను మీద నీలం, ఎరుపూ రంగు పువ్వుల పరికిణీ, నీలం క్రేపు జాకట్టు, రెండు జడలు, ఎడం జడలో వో మందార పువ్వు, ఆకుపచ్చ చెప్పులు, ఆరు పుస్తకాలు... అన్నట్టు గులాబీ రంగు వోణీ..."

అంతే "ఇప్పుడేవస్తా" నంటూ శేష్గిరి అంతర్ధానమైపోయాడు. నరసింహం తన రాత పనిలో తాను తలమునకలైపోయాడు. మరో వెణ్ణిముషాలు ఓపికపట్టిన పాపారావు "ఏరోయ్! గంటయి గంటన్నరయ్యింది. తెలీదా" అన్నాడు. నరసింహం వోణకనేలేదు. తల కూడా ఎత్తకుండా "ఆహా! అయితే నువ్వెళ్ళు. ఆఖర్నించి ఆరో బెంచీలో ఆటుపక్కగా కూర్చుని నీ అట్టెండెన్సుతో పాటు నీదీ పలికే నంబరు తెలుసుగా. నా

# ప్రముఖ రచయిత(త్రు)ల కథలు

శ్రుతి నాలుగున్నర అన్నాడు.

ఆ ఆ అంటూ పాపారావు పరుగెట్టాడు.

● ● ● ● ●

ఆఫ్‌లానా క్లాసులో మేష్టారు పాఠం చెప్పుకుపోతున్నాడు. "పరధ్యానం"లో వున్న శేషగిరి ఎందుకో నవ్వుకున్నాడు. అంతలో వులిక్కిపడ్డాడు. వెనువెంటనే ఎగిరిపడుతూ 'కోడ్కోడి' అంటూ గావుకేకలు వేశాడు. అతన్ననుసరించి తోటి విద్యార్థులు "కోడి కోడి" అని బృందగానం పాడి, తన ఐకమత్యాన్ని తెలియజేశారు.

"కోడేమిటోయ్" అన్నారు లెక్చరరుగారు.

"కోడి కాదు, తేలుసార్" అన్నాడో కుర్రావు. ఈలోగా శేషగిరి పూటికే కొట్టిన బంతిలా గంతేసి, లక్ష్మీదేవి కాలికి అరంగుళం దూరంలో వున్న ఆ తేలు మీద విరుచుకుపడ్డాడు. ఆడాళ్ళంతా వులోమని లేచి, వీరుని వంక చూశారు. శేషగిరిలో వీరరక్తం విజృంభించిట. వట్టికాళ్ళ ఆ తేలుని మట్టేశాడు.

"వాష్ జాగ్రత్త" అంది నేపథ్యం.

తేలుని తొక్కిన వాడు తొక్కినట్టే, అట్టేవుండిపోయాడు. కాలుకదపలేక, వంగి తన కాలుని చూసుకుని తేలును తొక్కిన కాలుకు రక్తంలేదుకదా అని వంగి చూస్తూ అనుకున్నాడు బాధగా.

"తేలు కరిచిందేమిటోయ్" అంటూ తేలు చావడం నిర్ధారణ చేసుకున్న లెక్చరర్ గారు కుర్చీ దిగారు. "ష్షా! తేలు కరుస్తూందేప్తి! కుడుతుంది కానీ, ష్షా హె ష్షా" అన్నాడో కంఠారావు!

"కరవలేదండబ్బా" అన్నాడు శేషగిరి పళ్ళు గట్టిగా కరుచుకుంటూ. విషయపాకం గ్రహించిన పాపారావు సద్దుమణిగేలోగా — శేషగిరి రెక్క పుచ్చుకుని పక్క రూముకు లాక్కుపోయాడు.

అప్పుడే పని ముగించుకుని క్లాసుకు వస్తున్న నరసింహం తన రూటు మార్చుకున్నాడు.

"దున్నపోతులా వున్నావ్. తేలు మంత్రం రాదర్రా" అన్నాడు శేషగిరి కాలు బాధగా ఆడిస్తూ. ఆనక ఆ విషయం మీదో మీటింగు వేసి, గుడ్డపాగ వైద్యంగా నిర్ణయించి, ఆ మహత్కార్యానికి ప్లే గ్రౌండ్‌లో రుమాళ్ళు తగలేయనారంభించారు.

తదుపరి క్లాసులో బ్యాకింగ్ లెక్చరరుగారు తన విద్యుక్త ధర్మాన్ని కుర్రాళ్ళ మీద పోసి తలంటుతూ, ముందు బెంచీలో కూర్చున్న మూడు కొత్త ముఖాల్ని చూసి, ముచ్చటపడబోయి, అంతలో ఆ మూడు ముఖాల్లో ఒక ముఖం తన ముఖం చూడ్డానికి బదులు మరో ముఖం వంక చూడ్డం చూసి, ముఖం మాడ్చుకుని, ఆ ముఖాన్ని — వెధవ ముఖం అని తిట్టుకుని, సరిపెట్టుకుని, పాఠం చెప్పే ప్రయత్నంలోకి వచ్చి, గత వాక్యం మరచిపోయి "ఆ... ఎంత వరకూ చెప్పా" అన్నారు.

"అందువలన ధర విపరీతంగా పడినంత వరకూ సార్" అన్నాడో సువిశాల కర్ణుడు.

"అవును పడింది — ఏమిటి పడింది" అని తనలో తనే తర్కించుకుని, దాన్ని ప్రశ్నగా మార్చి — ఏయ్ దెబ్బయ్యేదు ఏమిటి పడింది" అన్నాడు కసిగా — ఆ నంబరు వోనరుకేసి చూస్తూ. పరధ్యాన్నంలో వున్న శేషగిరి, పాపారావు పోటుతో టప్పున వాస్తవానికి వచ్చి, ఎగిరి నిలబడి, "మందా..." అనరిచి, అంతలోనే నిభాయించుకుని, నోరు నొక్కేసుకున్నాడు. లక్ష్మీదేవి ఎడమ చెయ్యి అనుకోకుండా ఎడమ చంప తడిమి చూసి "మందా లేదు. పడిపోయింది" అని తేల్చింది. "వోరి వీడి దుంపతెగా" అనుకుందామె మనస్సు.

ఈలోగా విషయార్థం గ్రహించిన కుర్రాళ్ళు ఆనందంతో కేరింతలు కొట్టనారంభించారు. లెక్చరరుగారు కనుక ఆయన కాలస్యంగా కూడా అర్థంగాక "మందా ఏమ్టి" అని బాగేదు సాగి, అప్పటికే అరక్షణమయి, మూారెడుకు పంచించుకుపోయి, "నాన్సెన్సు — ఇన్డిసిప్లిన్ — యూ... నా క్లాసులోంచి గెటవుట్... ఫెటవ్వుట్... క్విక్... నువ్ కూడా... నో, మీ ముగ్గురూ. య్యస్... ముగ్గురూ, ఫోండి" అంటూ తన

కోపాన్ని మూడు రెట్లకు పెంచుకున్నాడు. వచ్చిన ఛాన్సు వదులుకో నిష్టంలేని మరికొందరు విద్యార్థులూ ఆ ముగ్గురితో కలిసిపోయారు.

అది చూసి, ఏదీ పట్టకుండా నిద్రపోయే తెగ విద్యార్థులు క్లాసు టయిమయిపోయింది గావాల్ను అనుకుని ఆవలించుకుంటూ లేచి నిష్క్రమించారు. ఈ సంబరం బొత్తిగా నచ్చని లెక్చరరు గారు అప్పుడే గడపదాటుతూవున్న కుర్రాడ్ని "ఎక్క డికి" అంటూ నిలేశారు. ఆ కుర్రాడు జాలిగా ఆయన వైపు చూసి — "బెక్లె పోయిందార్సర్" అనో ఆవలింత వదిలి, వెళ్ళిపోయాడు. లెక్చరర్‌గారు ముత్యంగా మూడోసారి హడలిపోయారు.

ముందు బెంచీల్లో కూర్చుని, చాలా శ్రద్ధగా పాఠం వినిబూనిన కుర్రాళ్ళు తమ తదేక ధ్యాసలో గంట మోత గమనించలేదు కామాల్ననుకుని, నెమ్మదిగా లేచి పుస్తకాలు తీసుకుని గుమ్మం వైపు బయలుదేరారు. అయోమయం నుంచి తేరుకోని లెక్చర్‌గ్గారు, "వోకె... యుకెన్గో" అంటూ తన వాచీని తిట్టుకుంటూ దాన్ని సరిచేయబోయి, అంతలో కొయ్యబారిపోయారు.

అప్పుడే గంట గణగణ లాడింది.

"ఐసి" అనుకున్నాడాయన తేరుకునీ, తేరుకోక.

● ● ● ● ●

ఆనాడు సాయంత్రమే నరసింహం లక్ష్మీదేవి తాలూకు సంపూర్ణ భోగట్టా, పరిపూర్ణ విలాసము, తదితర సమాచారాలు తెలుసుకొని వచ్చి శేషగిరికి చెప్పి, తన శ్రమ ఫలం క్రింద వో అయిదు రూపాయలు జమకట్టించుకున్నాడు.

"మణ్యం మేష్టారి వాటాలోనా వాళ్ళున్నది" అని ఆశ్చర్యపోయాడు శేషగిరి.


"అందుకే వో పనిచెయ్" అన్నాడు నరసింహం.

"ఏవి. నీ కో రూపాయివ్వడమేనా?"

"వో... యిస్తానంటే వొద్దనను. రేపే ఏకంగా రెండ్రూపాయలిద్దువులే! కానీ నువ్ రేపట్నుంచీ మణ్యాం మేష్టారి వద్ద ఉదయం ఆరు—టు—ఏడు ప్రయివేటుకు చేరు. మీ మందారం ఐ మీన్ మీ లక్ష్మీదేవి కూడా అదేటయిము కొస్తుంది" అన్నాడు నరసింహం.

● ● ● ● ●

దరిమిలాను శేషగిరి ప్రయివేటుకు కుదిరాడు. మొదటొకట్రెండ్రోజులు తన అదృష్టానికి తానే కొయ్యబారి తేరుకోలేక పోయాడు. మరీ బుద్ధిమంతుడి మార్కుతో పెందరాళే మేష్టా



# భూపతి

రింటికి చేరి, నమస్కారాలు గుప్పించి మిగతా వాళ్ళొచ్చేదాకా గుడ్లప్పగించి కూర్చోవడం అలవర్చుకున్నాడు.

ఆ రోజు మేష్టారింటి తలుపుతోసి, లోపల పెట్టబోయే అడుగు ఎత్తి అలానే వుండిపోయాడు. అంతకు ముందే వచ్చి ఈతాకుల చాపమీద సెటిలైపోయిన లక్ష్మీదేవిని క్రేన్‌వ్యూలో చూసి, తేరుకుంటూ రించెన్ కదా నాదు జన్మ అనుకున్నాడు. శేషగిరి సిగ్గుతో మెలికలు తిరుగుతూ కూర్చున్న సెకనుస్నరకు మరో గాజుల కంఠం "మే..." అంటూ లోపల కొచ్చి" అప్పుడే వచ్చేశావేమేయబ్బా" అని, "అవున్లే — నీకేం మీ ఇల్లిక్కడేగా" అని తనే సమాధనపడుతూ సెటిలయింది.

"రెండు రెళ్ళనాలుగు" అన్నకున్నాడు శేషగిరి జడలు లెక్క పెడుతూ.

నాలుగు జడలూ బుర్లలోకి దిగాయి. అట్నుంచి నవ్వుల్లోకి, జల్లుల్లోకి వెళ్ళాయి. ముఖం చేత్తోనే తుడుచుకుంటూ, కిలకిలా నవ్వుతూ, కురిసేను తుప్పరులూ అనుకున్నాడు. అది గ్రహించిన స్మితలు మరింత అదే పని చేయబోయి, ఆపుకోబోయి, కుదరక, బుడగ పగిలినట్టు పగిలిన నవ్వును అతి కష్టంమీద వదిలిపెట్టారు. ఇదంతా పై నుంచి చూస్తున్న వో బల్లి తన ఆనందం పట్టలేక ముందు కాళ్ళతో చప్పట్లు కొట్టబోయి, కాలు జారి, భూమిచేరబోయి, మధ్యలో అడ్డొచ్చిన శేషగిరి నెత్తిన సెటిలయ్యింది. దాంతో శేషగిరి "య్యావ్వే" అని వో పొలికేక వేస్తూ చిన్న నృత్యం చేసి, తిరిగి చాపమీద పడ్డాడు. తిరిగి గోడ చేరిన బల్లి బుర్రగా నవ్వుకుంది.

"హి హ్హి హి" అంది రుమాలు చాటునుంచి లక్ష్మీదేవి.

"తేలునుత్త కాళ్ళతో మట్టేవాళ్ళు కూడా బల్లంటే భయమేనోయబ్బా" అంది రెండో దేవి. శేషగిరి కోపాన్ని కొరికి పట్టుకున్నాడు.

దేవిల టాపిక్కు మారింది.

"ఏమోయబ్బా! నీ కోసం ఏం తెచ్చానో చూడు" అంటూ ఆ దేవి జామెంటీ బాక్సులోంచి ఏవో తీసి లక్ష్మీదేవి చేతిలో పోసింది. అవేవో వోరన్నర కంటితో చూసిన శేషగిరి బాదం పప్పులు బలేబలే అనుకున్నాడు లాలాజలాన్ని మింగుతూ... మేస్టారు శనివారం పూజలో వుండడం వల్ల నలుగురాడవాండ్ర టాపిక్కులు భూభ్రమణం చేసి ఇష్టాయిష్ట వివరణలకొచ్చాయి....

"నీకేం చెట్లంటే ఇష్టమోయబ్బా! చెట్లంటే తినేవిస్మా" అందో స్మిత.

"తినే చెట్లా? అంది లక్ష్మి నముల్తూ.

"అదేలేవో! పళ్ళ చెట్లు" అందామె.

లక్ష్మీదేవి నమలడంతో తాత్కాలికంగా ఆపింది బుర్ర సుతారంగా మధ్యవేలుతో గోక్కుంటూ "జామ, కొబ్బరి, బాదం, సపోటా, నారింజ...'

చాల్చా అంది అడిగిన పాప.

శేషగిరి ఆ పేర్లు తన బుర్రలో దాచేసుకున్నాడు.

ఆలోగా మాస్టారు వచ్చారు.

● ● ● ● ●

దీపాలెట్టారు.

పెట్టే గంటన్నర దాటింది.

హాస్టల్లో అన్ని రూముల్లోనూ దీపాలు వెలుగుతున్నాయి. బాగా చదువుకున్న చదువులు వాళ్ళంతా పులిమోసుకుందామని వుబలాటపడే రకం విద్యార్థులు పుస్తకాల ముందు కునికిపాట్లు పడుతూ లేస్తూ "హబ్బ ఎంత సేపు చదవాయ్ " అని సంబరపడుతూ ఇహ ఈ రోజుకిది చాల్లే అని చెప్పుకుంటూ నిద్రలకు వుపక్రమిస్తున్నారు. అప్పటికే వోగలాట నిద్రపోయిన వారు కంత నిద్రల్లో కలవరిస్తూ "కొరివి దెయ్యాల్లా ఏవిటీ దీపాలు తెల్లవార్లు" అని విసుక్కుంటున్నారు. మిత్రులతో పేకాట, కబుర్లాటల్లో వున్న విద్యార్థులు అప్పుడే చీకటై నిద్రట్టేమయి పోతోందని బెంగపెట్టుకుంటున్నారు.

తొమ్మిదికొంచెం దాటినా గడియారాలు తెల్లముఖాలేశాయి వాటికాలకు.

(ముగింపు వచ్చేవారం)

# జాకోబాసన ప్రేమోపాసన

— భూపతి

(గత సంచిక తరువాయి)

పన్నెండో నెంబరు రూములోని ఓ మంచం మీద పడుకున్న శేషగిరి ఎగిరెగిరి పడుతున్నాడు. దానికొంచెం ఎదురుగా పక్కమీద కోహ దూ, బంకు పెట్టెమీద మరొకాడు సర్దుకున్నారు.

క్షణం సేపు నిశ్శబ్దం.

"ఏడుగంటల వ్యవధిలో ఓ ఆడపిల్ల అదీ, మనవాడు మన సిద్ధిన మగువ అలా ఏడిపించడం విచారించదగిన విషయం" అని పాపారావు ప్రతిపాదించాడు.

"పెళ్లి పేరేదో వచ్చిన పేరు పెట్టుండ రాదూ, ఆ పిల్ల పేరే పెట్టిన పదాలా! ఆ పాప పేరిని పిలిస్తూ నూటొక్కసారి నవ్వింది. ఆ నవ్వులో ముత్యాల రెండు పళ్ళా అరపై మూడు సొళ్లు, పై ఐదు ఐదుగు భద్రమైనట్లుసారే కనిపించాయి. మొత్తా ఐదారు సొళ్లూ ముసి ముసిగా నవ్వింది" అన్నాడు నరసింహం తన రికార్డు పునస్సురణ చేస్తూ.

"లక్ష్మీందేవికి ముత్యాల రెండు పళ్లే లేవు" అన్నాడు ఎంతో బాధగోనూ శేషగిరి.

"ఏం పూడిపోయాయా! అంత వయస్సు కాదే"

"ఛ పుంటాకోరా! ఇంకా ఆమెకు జ్ఞానదంతాలా లేదని వాటి తాత్పర్యం".

"జ్ఞాన మెరాడి డబనూలు".

శేషగిరి తన్నిన బంతిలా లేచి, పరుపుమట్టి ఎత్తే సరికి నరసింహం పెరుగెత్తాడవతలకు. ఆనక వెళ్ళినంత వేగంగా తిరిగిన ఉయ్యాలలా తిరిగొచ్చి "ఆ పాప ఆటకట్టడానికో ఉపాయం చెప్తా ఏంటిస్తావ్" అన్నాడు.

చివర కుదిరాక పొద్దున్న ప్రవేయి క్లాసులో జరిగిన సంభాషణంతా... లక్ష్మీందేవికి ఇష్టమైన పళ్ళ పెళ్లి వరకూ అంతా మళ్ళీ చెప్పించు కున్నాడు నరసింహం.

"నిన్నేడిపించిన ఆ పిల్లాట కట్టించే ఉపాయం చెప్తాను. కొంచెం ఖర్చవుతుంది. కొరవుతిక్కవుతుంది. ఏడ్వాస్సందులో సహామివ్వాలి. ప్రస్తుతం ఓ నవ్రగహాల నిమ్మకో. నాకా నంబర్లక్కేలే" అన్నాడు నరసింహం. ఆలస్యమయితే మూడు పాడవుతుందని ముడుపు చెల్లించేసాడు శేషగిరి.

"మీ మందారాన్ని... నల్లే ముఖం అలా మాడ్చుకోకు... లక్ష్మీందేవిని రేపట్నుంచి "జాకోబాసనా" అని పిలు అన్నాడు నరసింహం.

"జాకోబాస నేవిటో నాదో పాసన్లాగ"

"అది తర్వాత చెప్తా... ఎదురు ప్రశ్నలు వేయక చెపినట్లు చై".

● ● ● ● ●

మర్నాడు నోరు తిరాలేదా "జాకోబాసనా" నామస్మరణం చేసినా నరసింహం లక్ష్మీందేవి కన్నెత్తయినా చూడకపోవడంవల్ల మధ్యాహ్నం వేళకి డీలాపడి రూముకు పోయాడు శేషగిరి. మధ్యాహ్నం నరసింహం గదికి రాగానే సరికే పాపారావు శేషగిరిని సాయంపట్టే సైకిలు షెడ్డుకు చేర్చాడు. విషయం విన్న నరసింహం తలపంకించి చేయి చూపాడు. చేతికో ముడుపు పట్టాక నరసింహం మరో సిగరెట్టు వెలిగించి ముగించుకుని "హోరి ఆ పాటి సిద్ధంగా వుండు" అన్నాడు.

శేషగిరి కళ్ళు పత్తికాయలయ్యాయి.

శరీరంలోంచి విద్యుత్తు పాకుపోయింది.

హృదయవీణ ఝుమ్మాయించింది.

"రెడీ" అన్నాడు నరసింహం.

పరిహారం మరింత దగ్గర పడింది.

పడిపోయింది.

నరసింహం గాండ్రించాడు.

"హోరి! శేషగిరి... ఆ కాకినాడ పిల్ల నీకు పెట్టిన పేరు కన్నా నువ్వామెకు పెట్టిన పేరు... ఏవిటా అది... జాకోబాసనా...అద్భుతమైన పేరురా..." అని దాదాపు అరిచాడు.

లక్ష్మీందేవి సపరిహాసంగా వెనక్కి చూసింది. మొగతా వారి చిన్నులామె వైపు తిరిగాయి. పొద్దున్నుంచి ఆ పేరు చాలా సార్లు వినడం వల్ల లక్ష్మీందేవి ఉలిక్కి పడింది.

● ● ● ● ●

ఆ మర్నాడు రివాజు వేళకి ప్రయివేటుకి వెళ్ళేసరికల్లా లక్ష్మీందేవి తల్లి వీధి గుమ్మంలో ఎదురయ్యింది. శేషగిరి తక్కున "నమస్కారం అత్తయ్యగారూ" అనెయ్యబోయాడు. ఆవిడ అతన్ని చూడగానే "బాబూ! అల్లరి కూరలవాళ్లే కొంచెం తేసేసి పెట్టునాయనా... నా పెయ్యింద లేదు వాడికి" అంది.

శేషగిరి పరుగున వెళ్ళి దాదాపు ఆ కూరలవాళ్లో ఎత్తుకుని వచ్చేసినట్లు పట్టుకొచ్చి, అంతలో ఆగక వంకాయల్లో ఏరుకుని, పుచ్చులు ఏరి, బేరం చేసి యథాశక్తి సహించాడు.

ఆవిడ కుర్రాడి మరుకుదనానికి ముచ్చట పడింది.

మరోనాటి ప్రాతఃకాల సమయంలో ప్రయివేటు వంకన వచ్చి, అవతల వాలాకేసి మెడసారి మాస్టారు నాలుగడుగులు నడిచే సరికి కాలికేదో తగిలింది.

లక్ష్మీందేవి తమ్ముడు అశాస్త్రి.

శేషగిరి బుర్ర అమోఘంగా పనిచేసింది. అంటే ఏడుస్తున్న ఆ పిల్లాణ్ణి ఎత్తుకుని కిందున్న కొంత మట్టి ఆ పిల్లాడి నోటికి, మరి కొంత చేతులకు పూసి "అయ్యయ్యో! ఎంత రే" అనరిచాడు. ఆ అరుపుకు పిల్లాడు యథాశక్తిగా తన వాటా కలిపాడు.

"ఏమయ్యింది నాయనా" అంటూ లక్ష్మీ దేవి తల్లి బయటకు వచ్చింది.

"చూడండి. సమయానికి నేనొచ్చాను గాబట్టి సరిపోయింది. వాడు లోపల బండను నోట్లో పెట్టుకోబోతున్నాడు" అన్నాడు శేషగిరి. ఆ పిల్లాడి నోరు మరోసారి చూపుతూ. లక్ష్మీందేవి తల్లి నోరు నుతారంగా బాదుకుంది. "మా నాయనా, సమయానికి దేవుళ్ళా వచ్చావు. లేకపోతే ఈ పాటికి పిల్లాడు ఏమయ్యేవాడో... నా బాబే... నాది మడిబట్ట బాబూ, వాణ్ణి కొంచెం అలా అరుగు మీద కూర్చోబెట్టు నాయనా" అంది బతిమాలుతూ.

శేషగిరి మారం ఆలోచించి "అరుగు మీద దొడ్డికెందే. సావిట్లో కూర్చోపెట్టాను. ఇక్కడ ఉంటే మళ్ళీ ఏదైనా మింగచ్చు" అంటూ నిశ్చయంగా మడికాయి లోపలపెట్టే అత్తారింట్లోకి వెళ్లాడు.

అతని వొళ్ళు ఝల్లుమంది.

వాణ్ణి హాల్లో కూర్చోబెట్టి మట్టూ మూసి, నిట్టూర్చి బయటకొచ్చి, అక్కడ పడున్న గిలక్కాయని ఆ పిల్లాడికి చేర్చే వంకన హాలుకు పునః ప్రవేశం చేశాడు. లోపల ద్వారానికో వున్న వాళ్ళ అక్కయ్యను చూసే సరికి శేషగిరి కొళ్ళంతా తిమ్మిరెక్కినట్టయి ఏం చెప్పాలో ఏమనాలో తెలీక "గిలక్కాయి" అన్నాడు. అనేసి గిలక్కాయి నేలమీద పెట్టి బయటికి వెళ్ళబోయే అంతలో వుంటున్న లక్ష్మీందేవి "బట్టి..." అంది. ఆ వెనుక ముసిముసిగా నవ్వింది. శేషగిరి క్రాపులో వెంట్రుకలన్నీ కోపంలోనిక్కబొడుచు

కున్నాయి. ఉక్రోషం తన్నుకొచ్చింది.

జాకోబాసనా... జ్ఞాక్యో-బ్యాస్సనా అన్నాడు కసిగా. అనేసి మేష్టారి వాటావైపు వెళ్ళిపోయాడు.

● ● ● ● ●

మర్నాటి ఉదయం ప్రయివేటుకని బయలు దేరి లక్ష్మిందేవి వాళ్ళింటి వేపు మెడసాచి, వో కన్ను, వో చెవీ అటు వేశాడు. ఆలోగా పెద్దావిడ బయటికొచ్చి "ఏం నాయనా", అంది. ఏమనక పోతే బాగుండదని, "బాబుని చూడాలని వచ్చా" అన్నాడు. ఆవిడ ఆ మాటతో మహా సంబరపడి "రా నాయనా రా, పిల్లాడికి కొంచెం నలతగా వుంది" అంది. శేషగిరి తన అదృష్టానికి తానే పొంగి పోయాడు.

అతని మరింత అదృష్టం వల్ల ఆ బాబుకు జ్వరం వో న్నాలోజులు నిలిచింది. ఆవారం శేషగిరికి పండుగ దినాలుగా దొర్లాయి. బుజ్జి బాబుకు పత్యం పెట్టిన్నాడు వాళ్ళ నాన్నగారు పెద్దటూరునుంచి తిరిగొచ్చి వరండాలో పేపరడ్డు పెట్టుక్కూర్చోడం ఆ రోజు శేషగిరి గమనించక, చూసుకుపోతుంటే ఆయన నివ్వెరపడి, నిల దీశాడు.

మామాగారు... కాబోవాల్సిన మామగార్ని చూసిన సంతోషం బదులు ముఖం భయంతో బిక్కచచ్చింది. స్టాలిన్ మీసాలతో ఆయన గుబురుగా వున్నాడు. ఈలోగా ఆపద్బాంధవి వచ్చి "రావోయ్! అలా నిలుచున్నావేటి" అంది.

అంత క్రితం వదలడం మర్చిపోయిన గాలంతా నిట్టూర్పుగా వచ్చేసింది. ఆవిడే వడవడ వాగుతూ పుత్రవాణ్ణో తన భర్తకు పరిచయం చేసి అతను చేసిన సహాయాన్ని మరువలేనని ప్రకటించింది.

"మీ నాన్నగారి పేరేవిటి."

చెప్పాడు.

"ఆయనేం పని, ఏ ఊరు, మీరెంత మంది పిల్లలు, మిగతా వాళ్ళేం చేస్తున్నారు, నువ్వేం చేస్తున్నావ్, ఆనకేం చేయదలిచావు, ఈ ఊళ్ళో ఎక్కడున్నావ్..." అంటూ ప్రశ్నల తోరణం ఆయన శేషగిరి మెళ్ళో వేశాడు. శేషగిరి ఆయనెదురుగా వున్న మోడా మీద కూర్చుని అన్నీ క్రమంగా ఆన్సరు చేశాడు.

"అయితే మల్లపురాజు గారు నీకేమౌతారు? అందామె. అదీ చెప్పాడు.

ఇంటావిడ ఆనందంతో ఎగిరి గంతేసింది.

"హర్రే... విన్నారా! మల్లప్రజాంటే... అలా చూస్తారేవిటండి... సుద్దూరాలా ఆయన పెద్ద ల్లుడు బుల్లిరాజు గారు... మా మేనమామకు

# ప్రముఖ రచయిత(త్రు)ల కథలు

సాక్షాత్తూ వో వేలు విడిచిన మేనత్త కొడుకు..." అంది.

వేలు విడిచినా, పట్టుకు వేళ్ళాడినా, లక్ష్మిందేవికి బంధువయినందుకు శేషగిరి మనస్సులోనే చిందులు వేశాడు.

భర్త ఈ చుట్టరికం అర్థం చేసుకోక పోవడం కూడా ఆవిడ గమనించలేదు. కూర్చో నాయనా ఇప్పుడే వస్తా అని మగనివైపు తిరిగి "చూడండి ఇంతా చేసి మన వాళ్ళబ్బాయి ఇతను" అంది.

ఆయన చూశాడు.

● ● ● ● ●

తత్ఫలితంగా మరింత చనువై రాకపోకలు పెంచేశాడు శేషగిరి. అనేక కోణాల్లో శేషగిరిని చూస్తున్న లక్ష్మిదేవి జాకోబాసనా అంటే ఏవిటో ఆ పేరు తనకెందుకు పెట్టాడో అడిగేద్దామని ఆ రోజు నిశ్చయించుకుంది. పక్కింటి మేస్టారింట్లో వంటరిగా కూర్చున్న శేషగిరిని చూసి "బల్లి బ్బల్లి" అంటూ కూర్చుంది.

శేషగిరికి రోమాంఛమయింది.

జాకో బాసనా... జ్ఞాక్యో-బ్యాస్సన్నా అని వొత్తిపలికాడు. ఆనక గుండె దడదడ లాడింది. చెంపలు జాగ్రత్త చేసుకుంటూ తరువాయి కార్యక్రమానికి రెడీ అయ్యాడు. లక్ష్మిదేవిలో ఆడతనం గుద్దుకు వచ్చేసింది. శేషగిరి కూర్చొనే వరకూ తన చేతి గోళ్ళు కొరికి కొరికి తుప్పు తుప్పుక్కున వుమ్మేసి, ఇహవాలి గోళ్ళవని పట్టిస్తే బావుంటుందని ఆమొత్తం పని విరమించి గొంతు సవరించుకుని "ఆడపిల్లనలా ఏడిపించడం... న్యాయమా" అంది.

కాదనిపించినా అతను కిమ్మనలేదు.

గుడ్లప్పగించి చూడసాగాడు.

వున్నట్టుండి లక్ష్మిందేవి కళ్లల్లో నీరు సుడి తిరిగింది. శేషగిరి గుండె ఝల్లుమంది. ఓసారి లబ్దబ్మనడం ఆపేసింది.

"మీరు నన్ను ఏడిపించవచ్చా" అన్నాడు ఎలాగో తేరుకుని. ఆమె ముక్కు ఎగపీల్చింది.

తప్పేలెండి నాది" అంది.

"నాదే తప్పే. ఐయామ్సారీ" అన్నాడతను.

ఓ నిముషం పాటు నిశ్శబ్దం.

లక్ష్మిదేవి మళ్ళీ గోళ్ళు తినబోయి ఆపేసింది.

"జాకో బాసనా అంటే ఏవిటండి" అంది. ఆ పేరు కర్థం ఏవిటో తెలుసుకోవాలని ఆ రోజు నుంచీ తహతహలాడుతున్న మనస్సును విప్పుతూ.

,,నాకు మాత్రం తెలిస్తేగా అనబోయి గమ్మున మనస్సులోనే నోరు మూసేసుకున్నాడు.

● ● ● ● ●

దరిమిలాను వో న్నాలోజులపాటు లక్ష్మిందేవి తనను బ్రతిమాలిన దానికి నూటొక్కరెట్లు ఎక్కువగా శేషగిరి నరసింహాన్ని బ్రతిమాల్సొచ్చింది.

"నా పాత బాకీ వడ్డీతో తీర్చడం, ఆ బాకీ తీర్చనందుకు అపరాధం కట్టి... మళ్ళీ ఇలాంటి పన్లు చేయకుండా వుండగలందులకు ఎడ్వాన్సు కట్టు" అన్నాడు నరసింహం.

శేషగిరి జుట్టుపీక్కుని, సరిచేసుకున్నాడు. ఆనక ముడుపు చెల్లించి కథ తెలుసుకుని వార్నీ అని ఆశ్చర్యపోయి, "శీఘ్రమే కళ్యాణ ప్రాప్తిరస్తు" అనిపించుకుని మురిసిపోయాడు.

డబ్బులెక్కపెట్టుకున్న నరసింహం "వోరి అర్భకా! ఆ పేరు అర్థం అప్పుడే చెప్పక. చెప్పావంటే జగతల ప్రతాపని కథలో ఇంద్రుని కూతరు పెళ్ళిలా ఝయ్యిన నీ వివాహం జరక్కుండా పోతుందిస్మీ. ఆ కథలో వీరుడు చావినట్లు నువ్వీ మాట అర్థం చావాలి. పెళ్ళయాక చెప్పాలంతే" అన్నాడు.


"చిత్తం గురూ" అన్నాడు శేషగిరి వినమ్రుడై.

● ● ● ● ●

జాకో బాసనా కర్థం చెప్పకపోతే మా గుమ్మం తొక్కద్దు" అని చూసిందా రోజు లక్ష్మిందేవి. ఈ మధ్యన ఏర్పడిన చనువుతో శేషగిరి వుంజుకుని "నే తొక్కుతా... మా మల్లపు రాజు గారి అల్లుడు మీ అమ్మగారి మేనల్లుడికి..."

లక్ష్మిందేవి నవ్వాపుకోలేదు.

శేషగిరి రెట్టింపు వుంజుకున్నాడు.




చదవలేదండి

"ఓరేయ్ సూరి! నిన్న చెప్పిన ప్రశ్నలన్నీ బాగా చదువుకొచ్చావా?" అడిగారు మాష్టారు.

"చదివానండి."

"మన దేశానికి ఉత్తరాన ఏమున్నదిరా?"

"సమాధానాలు చదువ లేదండి."

— ఇ. క్రిష్ణారెడ్డి.

"నే జెప్పనంటే జెప్ప... గడప తొక్కర్ద న్నారు గనుక ఎగిరి గంతేసి లోపలకు వస్తా" నంటూ అంత పనీ చేశాడు.

లక్ష్మిందేవికి చూడముచ్చటగా సిగ్గుపడి, పైట చెంగు నమిలేసి ఆనక వదిలేసింది.

● ● ● ● ●

"శిష్యా! పైటకొంగు నమిలిందంటే పాకం ముదిరినట్టే... ఇహ నువ్వు అత్త మామల సేవలు వేసై... నమస్కార బాణాలు వదులు... ప్రదక్షిణాలు చై... శుభమవుతుంది" అంటూ ఆశీర్వదించి, శేషగిరి జేబులోంచి సిగరెట్టు పెట్టె, అగ్గిపెట్టె, చిల్లర డబ్బులు స్వాధీన పరుచ కున్నాడు.

● ● ● ● ●

లక్ష్మిందేవి తండ్రి... దశరథ రామయ్యగారు ఏో మాదిరి స్థితుపరుడైనా ఆర్థిక శాస్త్రం బాగా వంటబట్టినందువల్ల ఖర్చువంతుడు కాలేదు. పిల్లలు ఎదిగి, గుండె మీద కుంపటిలా మారే సరికి దూరదృష్టి కూడా పుట్టిందాయనకి. డాక్టరు సలహా మేరకు కళ్ళజోడు పెట్టుకున్నా ఆ దూరదృష్టి తగ్గలేదు.

ఆయన తన భార్యతో కలిసి ఒకటికి ఒకటి కలుపుగా రెండే అన్న లెక్కలేశారు.

● ● ● ● ●

వో వారం దాటి పదో రోజు పడేలోగా శేషగిరి తలిదండ్రులు దిగారు.

"ఏరా వెధవా చదువెలా అఘోరిస్తున్నావ్" అని తండ్రి వాకబుచేశాడు.

సమాధానం చెప్పలేదు శేషగిరి.

"దశరథరామయ్యగారిల్లు ఎక్కడా?" అన్నాడాయన.

శేషగిరి చెవులు పొడుగయ్యాయి.

నరసింహం, పాపారావులు గుర్తు కొచ్చారు. మనస్సులో సాష్టాంగ నమస్కారం చేసేశాడు.

"ఏరా వెధవా మాట్లాడవేరా" అన్నాడాయన.

శేషగిరి పాఠం వొప్పచెప్పినట్టు చెప్పాడు.

"ఆయన మొన్న మనూరు వచ్చారులే అందుకు" అన్నాడాయన.

"ఎందుకు"

"తర్వాత చెప్తాలే".

"వెర్రి బాగుల వెధవ" అనుకుంది శేషగిరి తల్లి, తల్లి ప్రేమ పుబికి.

వేషాలు మార్చుకుని వెళ్ళేముందు "వాళ్ళమ్మాయిని నీకు అడగటానికి ఆపిల్ల తండ్రి మొన్న మనూరొచ్చారు. ఆ పిల్లని చూసొద్దామని.... వూ... నువ్వు పద..." అంది శేష్గిరి తల్లి.

"హత్పుతం" అని శేష్గిరి ఎగిరి గంతేశాడు.

వెర్రి నాగన్న అనుకుందా తల్లి ఈసారి.

● ● ● ● ●

దరిమిలాను పెద్ద పరీక్షలయ్యాక ఫెళ్ళున పెళ్ళయింది, తర్వాత... రోజొచ్చింది.

"జాకో బాసనంటే ఇప్పుడు చెప్పకుండా ఎలా తప్పించుకుంటారు" అంది లక్ష్మి పైటంతా లుంగ చుట్టి మొల్లో దోపుతూ.

తరించె కదా నాదు జన్మ అనుకున్నాడు శేషగిరి తన్మయత్వంలో.

"వోయ్! ఫోజుచాల్చాల్గాని ఆ మాటకు అర్థం చెప్పండి" అంటూ నిలేసింది లక్ష్మిందేవి.

ముత్యంగా మూడోసారి బ్రతిమాలించుకుని "నీ కిష్టమయిన పళ్ళ చెట్లు చెప్పు..." అన్నాడు.

"సపోటా, జామ..."

అలాకాదు, ఆ పేర్లనే జెప్తా. విను... జామ, కొబ్బరి, బాదం, సపోటా, నారింజ... వీటి మొదటక్షరాలు తీసి వాటిని కలిపి చదువు...

"జాకొ బాస నా" అందామె ఆశ్చర్యంతో

"హవును జాకో..."

మిగతా మాట నోటి నుంచి రానివ్వలేదామె.

ఓ పావు నిముషం తర్వాత ఊపిరి పీల్చుకున్న శేష్గిరి తన దృష్టానికి నూటకోటో సారి సంబరపడి, తన చేయి లైటు స్విచ్ మీద వేశాడు.

ఇహ మనమెందుకు... అనుకున్న గగన సూరీడు గగనం చాటు కెళ్ళిపోయాడు.

●

# సంస్కృత గ్రామం

'సంస్కృతం' అనగానే వెంటనే గుర్తొచ్చేవి రేడియోలో వస్తున్న వార్తలు, దేవాలయాలలోని మంత్రాలు, అంతకన్నా ఎక్కువగా ఆ భాష గురించి తెలుసున్నవారు ఈ రోజుల్లో బహు తక్కువ. నిజానికి భారతీయ భాషలన్నిటికీ సంస్కృతం తల్లి వంటి భాష. అటువంటి సంస్కృతం అరుదుగా వినబడుతున్నా... కర్నాటక రాష్ట్రంలో 'మట్టూరు' గ్రామంలోని ఒక అగ్రహారంలో సంస్కృతమే వాడుక భాషగా జీవించి వుందట. అక్కడి నివాసులు పెదవి విప్పితే సంస్కృతం తప్పించి మరొక భాష పలకదట. జోకులైనా, జోలపాటలైనా, ఆనందం అయినా, అభివందన మయినా అన్నీ సంస్కృతంలోనే. ఎవరైనా ఆ గ్రామం వెళ్తే ఆ గ్రామ ముఖ్యుడు 'శ్రీ అశ్వత అవధాని' చేతులు జోడించి నవ్వుతూ స్వాగతం పలికి, తనను సంస్కృతంలోనే పరిచయం చేసుకొని "కిమ్‌నామ్ అపి" (తమరి పేరేంటి) అని అడుగుతాడు. సంస్కృతాన్ని ఎప్పటికీ జీవించేలా చెయ్యాలన్న "ఉడిపి స్వామిజీ" కోరికకు కట్టుబడి ఆగ్రామంలో ఉన్న 90 కుటుంబాల బ్రాహ్మణ అగ్రహారం దానిని వాడుక భాషగా చేసుకొని ఉంది. ఇది నిజంగా గర్వపడాల్సిన విషయమే కదండీ!

— శర్మాజీ